క్లుప్తంగా

మారుతికి డాక్టరేట్


మారుతి

లింగోజీగూడ: ఎల్‌బీనగర్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల ఆసిఫ్‌నగర్ బాయ్స్–2లో తెలుగు పండితుడిగా విధులు నిర్వర్తిస్తున్న అంకం మారుతికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ డాక్టరేట్ ప్రకటించింది. మారుతి 2018 నుంచి ఉస్మానియా ఆచార్యులు సాగి కమలాకర్ శర్మ పర్యవేక్షణలో కవిత్రయ భారతం, సార్వకాలీన ధర్మాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందజేసినట్లు పేర్కొన్నారు.

శుభాకాంక్షలు



దిల్‌సుఖ్‌నగర్: చైతన్యపురి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సైదులును బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్, సైదులు, లింగా స్వామిగౌడ్, యాదవరెడ్డి, షేక్ నబీ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లోని సమస్యలు పరిష్కరించి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని రాజిరెడ్డి కాలనీలో రూ.40 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి, జైహింద్‌రావు, నాయకులు రవీందర్ రెడ్డి, దశరథగౌడ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శానిటేషన్ సూపర్‌వైజర్‌గా వాసుప్రసాద్



చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–6 శానిటేషన్ సూపర్‌వైజర్‌గా వాసుప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఎస్ఓగా ఉన్న గోవర్ధన్‌రెడ్డిపై ఫిర్యాదులు రావటంతో అతనిని బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్‌కు గ్రీన్ క్లీన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది ఏఎంహెచ్‌ఓ రుద్రశ్రీనివాస్ ఆయనకు అభినందనలు తెలిపారు.

బిల్ కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి


వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఎల్‌బీనగర్: సరూర్‌నగర్ సర్కిల్ డీసీ సుజాత, ఏఎంసీ శ్రీనివాస్, టీఐ ఆనంద్‌కుమార్ పన్నుల విషయంలో అవినీతికి పాల్పడుతున్నారని బిల్ కలెక్టర్ శ్రీశైలం చేస్తున్న ఆరోపణలలో నిజం లేదని జీహెచ్‌ఎంసీ రెవెన్యూ అసోసియేషన్ ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని 1,2,3,4,5 సర్కిల్ ఉద్యోగులు ఖండించారు. బుధవారం ఎల్‌బీనగర్ జోనల్ జాయింట్ కమిషనర్ కృష్ణకుమార్‌ను కలిసి శ్రీశైలంపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

లంచ్‌బాక్స్‌తో తలపై బాదిన టీచర్

చిన్నారికి గాయలు

సైదాబాద్: ఎల్‌కేజీ విద్యార్థిని టీచర్ లంచ్‌బాక్స్‌తో తలపై కొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. తల్లిదండ్రుల వివరాల ప్రకారం.. సైదాబాద్ కాలనీకి చెందిన ఆవుల మణికంఠ కుమారుడు ఈశ్వర్ ఎల్‌సీహెచ్ కాలనీలోని లిటిల్ ఇండియన్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బుధవారం తరగతి గదిలో అతడిని టీచర్ లంచ్‌బాక్స్‌తో తలపై బాదడంతో గాయమైంది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా మూడు కుట్లు వేశారు. తమ కుమారుడికి గాయమైన విషయం పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా దురుసుగా ప్రవర్తించారని ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బైక్‌ల దొంగలు అరెస్టు

సైదాబాద్: ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసిన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీఐ వివరాల ప్రకారం..సింగరేణి కాలనీకి చెందిన నరేష్ (22), చింతల్‌బస్తీకి చెందిన ఎస్.శివానంద్ (20), శశికాంత్ ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లేవారు. సైదాబాద్, భువనగిరి, సరూర్‌నగర్ పీఎస్‌ల పరిధిలో ఐదు బైక్‌లను తీసుకెళ్లారు. దొంగిలించిన బైక్‌పై సంచరిస్తున్న నరేష్, శివానంద్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాలు ఒప్పుకున్నారు. వారి నుంచి ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు శశికాంత్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఏఐ బోధన.. నైపుణ్య సాధన

- ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ పాఠాలు
- పేద విద్యార్థులకు వరం
- బాగుందంటున్న విద్యార్థులు
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు


జైపురికాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ద్వారా పాఠాలు వింటున్న విద్యార్థులు

నాగోలు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు విద్యాశాఖ అధికారులు ఏఐ(కృత్రిమ మేధస్సు) పాఠాలు అందుబాటులో తీసుకొచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారికి ఏఐ బోధన వరంగా మారగా చదువులో వెనుక బడిన వారికి ఎంతో బాసటగా నిలుస్తోంది. ఉప్పల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ప్రస్తుతం ఏఐ బోధన కొనసాగుతుంది. ఇందు కోసం ఆయా పాఠశాల్లో ఇంటర్‌నెట్ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా సాంకేతిక పాఠాలు బోధిస్తున్నారు. ఇందు కోసం రూపొందించిన ఎక్సెల్ ఏఐ ఫర్ ఎఫ్ఎల్ఎన్ టూల్ విద్యార్థులకు ట్యూటర్‌లా ఉపయోగపడుతొంది. పాఠానికి సంబంధించిన క్లిష్టమైన, ముఖ్యమైన విషయాలను కంప్యూటర్ తెరపై చూస్తూ హెడ్‌ఫోన్ల ద్వారా వింటుడటంతో ఎక్కువ కాలం గుర్తుంచకుంటారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునేలా..

మేడ్చల్ జిల్లా పరిధిలోని రెండు ప్రాథమక పాఠశాలకు ఎంపిక చేశారు. అందులో ఉప్పల్ మండల పరిధిలోని నాగోలు డివిజన్ జైపురికాలనీ ప్రాథమిక పాఠశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను గత సంవత్సరం ఆకృతి ప్రాజెక్టు వారి సహకారంతో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ కోర్సును ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఏఐ ఆధారిత లెర్నింగ్ టూల్స్ ద్వారా విద్యార్థుల బలహీతనలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం ఉంటుంది. ఏఐ టెక్నాలజీ సహాయంతో నేర్చుకునే విధానాన్ని విశ్లేషించి వారికి తగిన మార్గదర్శకత ఇవ్వనున్నారు.

ఆట్టుకునేలా బోధన..

విద్యార్థులకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో చిన్నారులను ఆకుట్టుకునేలా ఏఐ ద్వారా బోధన అందిస్తున్నారు. ఎంపిక చేసిన 3, 4, 5 తరగతుల వారికి తరగతికి పదిమంది విద్యార్థులను ఒక బ్యాచ్‌గా ఏర్పాటు చేసి..ఒక్కో బ్యాచ్‌కు తెలుగు వాచకం, గణితం అభ్యాసన సామర్థ్యాల పెంపునకు 20 నిమిషాల పాటు బోధన కొనసాగుతంది. బాలబాలికల వ్యక్తిగత సామర్థ్యాన్ని అంచనా వేసి, కృత్రిమ మేథతో రూపొంందించిన పాఠాల ద్వారా ఆసక్తికర, సులభంగా అర్థమయ్యేలా కంప్యూటరే బోధిస్తుంది. విద్యార్థులకు కంప్యూటర్ వాడకంతో సాంకేతికతపై భయం తొలగి అవగాహన పెరుగుతుంది.

చాలా బాగుంది..



అర్థంకాని పదాలు, గణిత పాఠాలు కంప్యూటర్ ద్వారా ఏఐ సులభవంగా అర్థమయ్యే విధంగా బోధిస్తుంది. మాకు ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది.

ప్రశాంత్, 5వ తరగతి విద్యార్థి

విద్యాబోధన మెరుగుపడుతోంది..



ఏఐతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనాలు ఉన్నాయి. పుస్తకాలు చదవులేని వారు చదువులో వెనుకబడిన వారికి చాలా ఉపయోగపడుతుంది. ఏఐ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ వాడకంతో సాంకేతికతను భయం తొలిగి అవగాహన పెరుగుతుంది. ఏఐ బోధనతో చదవడం, రాయడం, గణిత ప్రక్రియల్లో వెనుకబడిన విద్యార్థులు మెరుగవుతున్నారు.

–బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం జైపురికాలనీ పాఠశాల

చాలా కాలం గుర్తుంటాయి..



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఏఐ కోర్సు వెనుకబడిన చిన్నారులకు సులభంగా అర్థమయ్యేలా కంప్యూటరే బోధిస్తుంది. ప్రత్యేక సాంకేతిక ఏర్పాటు చేసిన టూల్ విద్యార్థులకు ట్యూటర్‌లా ఉపయోగపడుతోంది. పాఠానికి సంబంధించిన క్లిష్టమైన, ముఖ్యమైన విషయాలను కంప్యూటర్ తెరపై చూస్తూ..హెడ్‌ఫోన్ల ద్వారా వింటుండంతో ఎక్కవ కాలం గుర్తుంటాయి. – అనంతరెడ్డి–ఉపాధ్యాయుడు.

సులభంగా అర్థమవుతోంది..



ఏఐ ద్వారా తక్కవ సమయంలో ఎక్కవ నేర్చుకునే అవకాశం లభిస్తుంది. కంప్యూటర్ వినియోగించడంతో మాకు అవగాహన పెరుగుతుంది. ఇక్కడ తెలుగు, ఆంగ్లం, గణితంతో అభ్యసన సామరోధ్యల పెంపుననకు రోజు బోధన కొనసాగుతంది. సులభంగా అర్థమయ్యేలా కంప్యూటరే బోధిస్తుంది.

లిఖిత–5 వ తరగతి విద్యార్థిని

నేడు చేనేత దినోత్సవాలు


మాట్లాడుతున్న బొమ్మ రఘురాంనేత

ఎల్‌బీనగర్: జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా చేనేత సెల్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని కర్నాటి గార్డెన్స్‌లో గురువారం నిర్వహిస్తున్నామని సెల్ కన్వీనర్ కన్వీనర్ బొమ్మ రఘురాం నేత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, ఎంపీ ఈటల హాజరవుతున్నట్లు స్పష్టంచేశారు. పద్మశాలి కార్మికులకు సన్మానాలు, ఉపకరణాల పంపిణీ, చేనేత ప్రదర్శనలు, సెమినార్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది జగదీష్, పుల్గం రాములు, రావిరాల సంధ్యరాణి, బొమ్మ దశరథ, చెరిపల్లి ప్రభార్, జిల్లా నరేందర్ పాల్గొన్నారు.

కాలనీ ఆర్చి ప్రారంభం


ఆర్చిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: చంద్రపురికాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్చిలను బుధవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వేర్వేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృద్ధికి సమకారం అందిస్తానన్నారు. కాలనీలోని అంతర్గత రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జక్కిడి మల్లారెడ్డి, పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, రుద్రయాదగిరి నేత, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి


మొక్క నాటుతున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

సైదాబాద్: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని సలీంనగర్ టెంపుల్ పార్కులో జీహెచ్‌ఎంసీ హార్టీకల్చర్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని మొక్కలు నాటి పలు రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక చెట్టు నినాదాన్ని స్పూర్తిగా తీసుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టీకల్చర్ విభాగం మేనేజర్ కిరణ్, సూపర్‌వైజర్ కృష్ణ, కాలనీవాసులు, సందడి సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మోహన్, నాగమణి, శివ, ఉమేష్ పాల్గొన్నారు.


శివాజీచౌక్ వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం


సహారాస్టేట్స్‌కాలనీ రెండవ గేటు వద్ద..

ప్రొ.జయశంకర్‌కు నివాళి


చైతన్యపురి: ఫ్రొఫెసర్ జయశంకర్ జయంతిని బుధవారం ఎల్‌బీనగర్‌లోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. చైతన్యపురి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సాయినగర్ శివాజీచౌక్‌లో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకల్లో ఎల్‌బీనగర్ నియోజకవర్గ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి కొండోజు వేణుగోపాలచారి పాల్గొని నివాళులర్పించారు.

హస్తినాపురం చౌరస్తాలో..

హస్తినాపురం: హస్తినాపురం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జయశంకర్ చిత్రపటానికి కార్పొరేట్ విద్యానియంత్రణ జేఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు నివాళులరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మారెడ్డి, బచ్చురామక్రిష్ణ, యోగేశ్‌యాదవ్, పొదిళ్ల శ్రీనివాస్, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో..

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్‌లోని జయశంకర్ విగ్రహానికి, సహారాస్టేట్స్‌కాలనీ రెండవ గేటు వద్ద ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్నగౌడ్, బీఆర్ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.


హస్తినాపురం చౌరస్తాలో నివాళి అర్పిస్తున్న చెన్నోజు శ్రీనివాసులు


జయశంకర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

పాఠశాలలో సీసీ కెమెరాలు ప్రారంభం

నాగోలు: కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లోని మండల ప్రాథమిక పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా సర్వీస్ బ్రాంచ్ నుంచి 4 సీసీ కెమెరాలు, 5 క్యాబ్ లాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కేశవకుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాఠశాలకు భద్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది నరేందర్, శైలేంద్ర మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, హెచ్‌ఎం ఆంజనేయులు, సునీత, అరుణ జ్యోతి, సంధ్య, శైలజ, మోహన్ పాల్గొన్నారు.

మద్యంమత్తులో వ్యక్తిపై దాడి

నాగోలు: మద్యంమత్తులో యువకుడు ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాగోలు జైపురికాలనీలో ఉండే నర్సింహ స్థానికంగా స్క్రాప్ దుకాణం నిర్వహిస్తున్నాడు. బ్రిలెంట్స్ కాలనీలో ఉండే కార్తీక్ బుధవారం కొన్ని ఇనుప వస్తువులను నర్సింహ దుకాణంలో విక్రయించేందుకు రాగా డబ్బుల విషయంలో వివాదం జరిగింది.

మద్యం మత్తులో ఉన్న కార్తీక్ తన దగ్గర ఉన్న పదునైన రాడ్‌తో నర్సింహ తలపై దాడి చేయగా రక్త గాయమైంది. ఈ క్రమంలో ఇరువురు పరస్పర దాడులు చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని నర్సింహను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కార్తీక్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: డివిజన్ పరిధిలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలవాసులు ముంపు, దోమలతో ఇబ్బంది పడుతున్నామని సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా బుధవారం ఆయన పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంపు సమస్య పరిష్కారానికి ప్రణాళిక రూపొందించి త్వరలో వరద నీటి కాలువ, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జలమండలి డీజీఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, జీహెచ్‌ఎంసీ ఏఈ గోపాలకృష్ణ, కాలనీలవాసులు శంకరయ్యగౌడ్, పద్మారెడ్డి, కృష్ణరెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, సోమేశ్వరరావు, నరసింహారెడ్డి, సందీప్‌రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేశ్వరరావు, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టీఎస్‌పీజీఏ ప్రతినిధులు

సైదాబాద్: ఈ నెల 11న ఇందిరాపార్క్ వద్ద టీఎస్‌పీజీఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెన్షనర్ల మహాధర్నాను విజయవంతం చేయాలని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మారం భరత్‌రెడ్డి కోరారు. బుధవారం సలీంనగర్‌లోని టీఎస్‌పీజీఏ కార్యాలయంలో నిర్వహించిన మహాధర్నా సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉచితాలకు లేని ఆర్థికస్థితి, రాజ్యాంగం కల్పించిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ల హక్కులకు లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ పెన్షనర్లకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చట్టబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వ పట్టించుకోవడం లేదని తమ డిమాండ్ల సాధనకు మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఓంప్రకాష్, మదన్ మోహన్, ప్రసాదరావు, దామోదర్, కృష్ణారెడ్డి, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

‘బీసీలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే’


మాట్లాడుతున్న వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి

మన్సూరాబాద్: బీసీలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మన్సూరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా బీసీల కోసం కాదని, ముస్లింల కోసమన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అందులో 10శాతం ముస్లింలకు కేటాయించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. శ్యామల, భాస్కర్, శ్రీధర్‌గౌడ్, కిరణ్‌కుమార్, సాయిరాం గౌడ్, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ డ్రామా

చంచల్‌గూడ: బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్‌లో పేరుతో మరింత మంది ముస్లిలంకు లబ్ధి చేకూరేలా ప్రయత్నిస్తున్నారన్నారు. బీసీ జనాభాను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు.

బీసీ బిల్లు ఆమోదానికి పోరాడతాం


జంతర్ మంతర్ వద్ద నిరసనలో దేపభాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: బీసీ బిల్లు సాధన లక్ష్యంగా చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని టీపీసీసీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి అన్నారు. గత రెండు రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన బుధవారం రెండో రోజుకు చేరిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారన్నారు. బీసీ బిల్లు ఆమోదం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు మొక్కుబడిగా ఉన్నాయని ఆరోపించారు. బీసీ బిల్లు ఆమోదం పొందే వరకు కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

సైదాబాద్: అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని చార్మినార్ భాగ్యలక్ష్మి మాతా మందిర్ చైర్ పర్సన్ శశికళ అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ కృష్ణానగర్‌లోని కారుణ్య సింధు ఆశ్రమంలో మహిళల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత బ్యూటీషియన్ కోర్స్ శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాఆరు. మహిళలు ఆర్థికంగా స్థిరపడడానికి కరుణశ్రీ సేవా సమితి ఆధ్వర్యంలోని కారుణ్య సింధు ఆశ్రమంలో పలు అంశాల్లో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మదన్‌మోహన్ ధరక్, ఆశ్రమం ప్రతినిధులు పుప్పాల వెంకటేశ్వరరావు, బిజ్జల వెంకట శివకుమార్, చంద్రశేఖర్, దామోదర్‌రెడ్డి, మాణిక్ రావు, శారద పాల్గొన్నారు.

బాలికపై లైంగిక వేధింపులు

వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష

చాదర్‌ఘాట్: బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష, రూ. 10 వేల జరిమానా విధించారు. చాదర్‌ఘాట్ పోలీసుల వివరాల ప్రకారం.. ఓల్డ్‌మలక్‌పేట శంకర్‌నగర్‌కు చెందిన శివకుమార్ (29) ఇంటి సమీపంలో నివసించే బాలికను ఫొటోలు చూపిస్తానంటూ తన ఇంట్లోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని సదరు బాలిక తల్లిదండ్రులకు తెలపడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా శివకుమార్‌ను రిమాండ్‌కు తరలించి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు విచారించిన నాంపల్లిలోని 12వ అదనపు సెషన్స్ జడ్జి టి.అనిత దోషిగా తేల్చి మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ


రక్షణ కిట్లు పంపిణీ చేస్తున్న రుద్ర శ్రీనివాస్

చాదర్‌ఘాట్: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం రక్షణ కిట్లను పంపిణీ చేస్తుందని మలక్‌పేట సర్కిల్–6 ఏఎంహెచ్‌ఓ రుద్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మలక్‌పేటలో పారిశుద్ధ్య కార్మికులకు కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. సర్కిల్–6లో 868 మంది కార్మికులు ఉండగా మహిళలు, 246, పురుషులు 622 మంది ఉన్నారన్నారు. రాత్రి సమయంలో పని చేసేటప్పుడు తప్పనిసరిగా గ్రీన్ కోటు ధరించాలని తెలిపారు. ప్రతిరోజు ఎస్ఎస్ఓ, ఎస్ఎఫ్ఓలు మానిటరింగ్ చేస్తారని, దుస్తులు ధరించకుంటే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఓ వాసుప్రసాద్, ఎస్ఎఫ్ఓలు పాల్గొన్నారు.

సైదాబాద్ రెడ్డిబస్తీలో..

సైదాబాద్: పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం సైదాబాద్ రెడ్డిబస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె డివిజన్ పరిధిలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జీహెచ్‌ఎంసీ నుంచి అందిస్తున్న సేఫ్టీ కిట్లను ఉపయోగిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.


కిట్లు అందజేస్తున్న అరుణ రవీందర్‌రెడ్డి